## బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో తోపుడు బండి వితరణ

బద్వేలు, అర్బన్, ఆగస్టు 17 ప్రభాతవార్త



బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో బద్వేల్ మండల పరిధిలోని లక్ష్మీ పాలెం గ్రామానికి చెందిన సింగసాని ప్రభావతమ్మ అనే మహిళకు ఉపాధి కోసం సుమారు రూ. 15 వేలు విలువచేసే తోపుడు బండి, తక్కెడను వితరణ చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొంకుల రాంబాబు,డాక్టర్ గుర్రాల హరికృష్ణ హాజరై అనంతరం వారు మాట్లాడుతూ వెనుకబడిన బలిజ కులస్థులకు బలిజ సేవా సంఘం సభ్యులు దాతల సహాయ సహకారాలతో వారి జీవనోపాధి కోసం పలు రకాలుగా సహాయ సహకారాలు అందజేయడం ఎంతైనా అభినందనీయమన్నారు, ఈ కార్యక్రమంలో బలిజ సేవా సంఘం సెక్రెటరీ కొరపాటి సురేంద్ర ఉపాధ్యక్షులు కొంకుల రమణ ఆవుల సుబ్బారావు పెద్ది సుధాకర్, సింగంశెట్టి వెంకటసుబ్బయ్య,సుదీర్, బాసికాల శ్రీనివాసులు, దడ్డం నాగార్జున, బాసికాల నారాయణ, నల్లబల్లి శ్రీనివాసులు, కుప్పల మురళి, పండుగాయల శ్రీను, వాయిలీటి సుమంత్, దదం రాజా,ముంతల శ్రీరాములు సింగంశెట్టి రమణ, రాజేష్ ,బసవి ఆదినారాయణ సోమేసుల వెంకటేశ్వర్లు, నానబాల విజయ్, టీచర్ శంకర్, ఎక్కలూరి మురళీకృష్ణ, తో పాటు బలిజ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు

## 10 లీటర్లు నాటుసారా స్వాధీనం- వ్యక్తి అరెస్టు

పీలేరు, ఆగస్టు 17 ప్రభాతవార్తః



పీలేరు ఎస్ఈబీ సీఐ గురు ప్రసాద్‌కు గురువారం అందిన రహస్య సమాచారం మేరకు కలకడ మండలంల లోని పాపిరెడ్డిగారిపల్లె గ్రామానికి చెందిన సయ్యద్ మునీర్‌బాషా వద్ద 10 లీటర్లు నాటుసారా కలిగి ఉండగా అరెస్టుచేసి కేసు నమోదుచేసి రిమాండుకు పంపినట్లు తెలిపారు. ఈదాడిలో ఎస్సై లక్ష్మీ నరసయ్య, సిబ్బంది యోగానంద, సుధాకర్, బాలకష్ణ, గంగా మహేశ్వరిలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల ఆనంద హేళ

వాల్మీకిపురం, ఆగస్టు 17 ప్రభాతవార్తః



ఏళ్ల తరబడి నిరీక్షిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగులరైజ్ చేసిన సందర్భంగా కాంట్రాక్టు ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక పీవీసీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటా నికి పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు మాట తప్పకుండా తమను రెగులర్ చేయడం పై సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, చింతల రామచంద్రారెడ్డికి కతజ్ఞతలు తెలిపారు. నాడు-నేడు కార్యక్రమంలో జూనియర్ కళాశాలను అభివృద్ధి చేస్తుండడం పేద విద్యార్థుల ఉన్నతిపై సీఎంకి ఉన్న నిబద్ధతకు అద్దం పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహులు, ప్రసాద్,శేఖర్, రవి, ఇజాజ్, రమణ, సురేష్, ప్రేమలత, స్వప్న, నాగేంద్ర, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

వాల్మీకిపురం, ఆగస్టు 17 ప్రభాతవార్తః



ఈనెల 26వ తేదీ పీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరగనున్న జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్ తెలిపారు. గురువారం స్తానిక ఎంపీడీఓ కార్యాలయంలో డిజిటల్ అసిస్టెంట్లు, వేల్ఫేర్ అసిస్టెంట్లుకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి నుంచి డిగ్రీ ఉత్తీర్ణులైన యువతకు 3500 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ప్రతి వాలంటీరు తమ పరిధిలోని నిరుద్యోగులను గుర్తించి జాబ్‌మేళాకు హాజరయ్యేలా చూడాలన్నారు. ఓటీఎస్‌కు ప్రజలు చెల్లి ంచిన నగదును వెంటనే చలానా రూపంలో ప్రభుత్వ ఖాతాకు జమ చేయాలన్నారు. జగనన్న పాలవెల్లి కార్యక్రమం కింద పనిచేయని పాల కేంద్రాలను పునరుద్దరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఏపీఎం నరసింహులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తైవాన్‌లో విద్యార్థులకు ఆపర్చునిటీస్‌పై గెస్టు లెక్చరర్

కురబలకోట, ఆగస్టు 17 ప్రభాతవార్త :



మిట్స్ కళాశాలలో ఆపర్చునిటీస్ తైవాన్‌పై గెస్టు లెక్చర్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రోసర్స్ పర్సన్‌గా ఎస్.ఉమేశ్వర్‌రెడ్డి, డాక్టోరల్ ఫెలో, నేషనల్ యంగ్ మింగ్‌చియో తుంగ్ విశ్వవిద్యాలయం, తైవాన్ మిట్స్ కళాశాల పూర్వ విద్యార్థి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తైవాన్‌లో హయ్యర్ ఎడ్యుకేషన్ చేసేందుకు ఎన్నో యూనివర్శిటీలు స్టైఫండ్‌తో కూడిన అడ్మిషన్స్‌లు అందిసున్నాయన్నారు. తైవాన్ ఆర్థిక రంగంలోనే కాకుండా విద్యలో కూడా గణనీయమైన ముద్ర వేసిందన్నారు. విద్యార్థులు తైవాన్‌లో విద్యను అభ్యసించాలనుకున్నపుడు విద్యార్థి వీసా ఇవ్వబడుతుందని తెలిపారు. తైవాన్‌లోని అనేక విశ్వవిద్యాలయాలలో విద్యార్థులు మాస్టర్స్ లేదా పీహెచ్‌డిని అభ్యసిస్తున్నారని తెలిపారు. తైవాన్‌లో 8 యూనివర్శిటీలతో ఎంఓయూలు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, డీన్ శ్రీమంతబసు, సీనియర్ మేనేజర్ విజయలక్ష్మి, ఈసిఈ విభాగాధిపతి రాజశేఖరన్, కిరణ్‌లు పాల్గొన్నారు.

## కనుమరుగవుతున్న "చేతి పంపులు"

అడుగంటిన భూగర్భజలాలతో నీటి కష్టాలు

- బోర్లు మరమ్మత్తులు చేయిస్తే అందుబాటులో చేతిపంపులు
- పూర్వం ఎక్కడ చూసినా చేతి పంపులే దర్శనాలు

రామసముద్రం, ఆగస్టు 17 ప్రభాతవార్త :



రామసముద్రం మండలంలో విద్యుత్ సరఫరా అందుబాటులోకి రాక పూర్వం ఏ గ్రామంలో చూచినా అఖరికి పాదచారులు ఎక్కువగా నడయాడే చోటున గ్రామానికి దూరంగా ఉన్న దేవాలయాలు సత్రాల వద్ద చేతి పంపులు ఉండేవి. మొన్నటి వరకు కూడా అధికంగా అక్కడక్కడ దర్శనమిచ్చేవి. ఇప్పుడైతే మినరల్ వాటర్‌కు డిమాండ్ పెరిగింది గాని గతంలో వంకలు..వాగుల్లో పారే నీటితో పాటు వ్యవసాయబావులు, బోరుబావులు, చెరువుల్లోని నీటిని ఇంటికి ఇలాంటి నీటిని తెచ్చి ఒక వస్త్రంతో వడకట్టి మట్టిబాణలో పోసుకొని తాగేవారు. ఏ రూపంలో నీటిని వినియోగించినా సామాన్యుడు ఎలాంటి రోగాల బారిన పడలేదు. కాలానుగుణంగా వాతావరణ కాలుష్యం కూడా పెరిగింది. నదులు, చెరువులు ఎండిపోతే చేతిపంపులపై ఆధారపడే అవసరం ఏముందను కున్నారేమో గాని చేతి పంపులను అసలు పట్టించుకోవడం లేదు. మరమ్మత్తులు చేయడం లేదు. తద్వారా విద్యుత్ సరఫరా లేని సమయంలో తాగేందుకు మినరల్ వాటర్ ఉన్నా ఇతర ఇబ్బందులకు నీరు లేక అవస్థలు పడుతున్నారు. చేతి పంపులు మరమ్మత్తులు చేయిస్తే ప్రజలకు అందుబాటులోకి వచ్చే అవకాశం లేకపోలేదు. అయితే అధునిక ప్రపంచంలో బోరు ద్వారా తాగునీటి సరఫరాకు అలవాటు పడ్డ ప్రజలు చేతిపంపుల మరమ్మత్తులపై దృష్టి సారించక పోవడం వల్ల అత్యవసర పరిస్థితిలో నీటి ఇబ్బందులు తీర్చుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో మరికొన్ని బోరింగుల్లో నీరు సంవృద్ధిగా ఉన్నా వాటిని ఎందుకు తొలగించారో పంచాయితీ అధికారులకు తెలియాలి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి చేతిపంపుల(బోరింగులు)లు మరమ్మత్తులు చేయించి ౹ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కృషి పట్టుదల ఉంటే ఉన్నతశిఖరాలకు ఎదగొచ్చు

అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి

రాయచోటి ఆగస్టు 17, ప్రభాతవార్త



ప్రస్తుత సమాజంలోని విద్యార్థుల్లో కృషి పట్టుదలతో ఉన్నత శిఖరాలకు ఎదగొచ్చు అని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి అన్నారు. శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం రెండవ సంవత్సర ఎంబీఏ( మేనేజ్మెంట్) విద్యార్థులకు మొదటి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవస్థను పటిష్ఠపరిచి ఉత్పాదన పెంచడంలో మేనేజ్మెంట్ రంగం కీలకమైనదని అభిప్రాయపడ్డారు . ఉత్పాదక రంగంలో భారతదేశం ప్రపంచ దేశాలకు పెట్టుబడుల స్వర్గధామంగా ఉందని ఈ రంగంలో దేశంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలకు ఎక్కువ అని వివరించారు . ఈకామర్స్, అకౌంటెన్సీ, బిజినెస్, బ్యాంకింగ్ మార్కెటింగ్ వంటి పలు విభాగాలలో మేనేజ్మెంట్ పాత్ర కీలకమని వివరించారు. మేనేజ్మెం ట్ విభాగం అధిపతి ఇంతియాజ్ మాట్లాడుతూ కళాశాలగా డిజిటల్ లైబ్రరీ, బోధన, పరిశోధనలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు అందుబాటులో ఉన్నారని, అర్హత సాధించిన విద్యార్థులందరికీ కళాశాలలో ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నామని కమ్యూనికేషన్ స్కిల్స్, అర్థమెటిక్, రీజనింగ్ అంశాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. కార్య క్రమంలో కళా శాల ప్రిన్సిపల్ డాక్టర్ వీ. బాలాజీ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆస్తాన ఏ బుఖారియాకు సన్మానం

కడప వైద్యవిభాగం, ఆగస్టు 17, ప్రభాతవార్త:



కడప నగరంలోని రహ్మతుల్లా వీధిలో ఉన్న ఆస్థాన ఏ బుఖారియా పీఠంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బుఖారియా ప్రెసిడెంట్, రాష్ట్ర హజ్ కమిటీ మాజీ సభ్యులు సయ్యద్ షా మగ్దుం బుఖారిసాహెబ్, బుఖారియా పీఠాధిపతి సయ్యద్ షా అక్బ ర్ బుఖారి సాహెబ్‌ను సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రైల్వేకోడూరుకు చెందిన మత గురువు ముఫ్తి ఆఫ్తాబ్ ఆలం సాబ్, ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్, డీసీసీ మాజీ అధ్యక్షుడు నజీర్ అహ్మద, ముస్లిం ప్రముఖులు హబీబ్ బుఖారి, నిజాముద్దీన్ బుఖారీ, సలీం బుఖారీలు పాల్గొన్నారు.

## నిహార్ స్కిల్‌లో ఘనంగా వేడుకలు

కడప వైద్యవిభాగం, ఆగస్టు 17, ప్రభాతవార్త:



కడప నగరంలోని జడ్పీ కార్యాలయం వద్ద ఉన్న నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ సెంటర్‌లో 77వ స్వాతంత్ర్య వేడుకలు పురస్కరించుకొని నిహార్ ఛైర్మన్ అమీరున్నీసా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నిహార్ స్కిల్ స్టాఫ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ

లక్కిరెడ్డిపల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త



మానవత్వాన్ని చాటుకొని తోటి మానవులకు చేయూతను అందిం చేదే మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అని సంస్థ చైర్మన్ బాలసుబ్రమణ్యాం పేర్కొన్నారు మానవత వారోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక నలంద హై స్కూల్ నుంచి మూడు రోడ్ల కూడలి వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి తాసిల్దార్ ఉదయ్ శంకర్రాజు ఎస్సై మల్లికార్జునెడ్డి మాజీ ఎంపీపీ అంబా పత్తిన రెడ్డయ్య గంగమ్మ ఆలయ దేవస్థానం చైర్మన్ సామాల నరసింహారెడ్డి రాయచోటి మానవత సంస్థ అధినేత సహదేవరెడ్డి రామ్మోహన్ రెడ్డి శాంతి ర్యాలీలో పాల్గొని మానవతా సేవలు గురించి కొనియాడారు కార్యక్రమంలో మానవతా సభ్యులు సుబ్బారెడ్డి రమణ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ విజయ భాస్కర్ శివయ్య గోపాల్ రాజారెడ్డి రమణ రామాంజనేయులు పోలీస్ సిబ్బంది మానవత సభ్యులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

గాలివీడు, ఆగస్టు 17, ప్రభాతవార్త



మండలంలోని గోరాన్ చెరువు గ్రామ పంచాయితీ పరిధిలోని శ్రీ రామాలయం తాసిల్దార్ కార్యాలయం దగ్గరలో గురువారం సీసీ రోడ్డు పనులను సర్పంచ్ దీప్తి , ఎంపీటీసీ శ్రీనివాసులు, ఉప సర్పంచ్ అంజలి ,స్థానిక వైసిపి నాయుకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో బాగంగా ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో ఇప్పటివరకు అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం సీసీ రోడ్డు మంజూరు చేసిందని ,ఇప్పటివరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన పనులు పూర్తి చేశామని తెలిపారు. పనులు సకాలంలో నాణ్యతతో చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఆశీస్సులతో మండల ప్రజాప్రతినిధుల పూర్తి సహాయ సహకారాలతో గ్రామ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని అన్నారు. కార్యక్రమంలో పంచా యితీ కార్యదర్శి సరోజమ్మ, ఏఈ రాజశేఖర్, స్థానిక వైసిపి నాయుకులు బ్రంహానంద రెడ్డి,వెంకటాద్రి , స్థానికులు వీరారెడ్డి, సిద్దారెడ్డి, జయ నారాయణ రెడ్డి,కరుణాకర్ రెడ్డి తదితులు పాల్గొన్నాను.

## తూనికలు కొలతల శాఖ అధికారుల తనిఖీలు

గాలివీడు ఆగస్టు 17, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని పలు దుకాణాల్లో తూనికల కొలతల శాఖ ఇన్స్పెక్టర్ నాగరాజు గురువారం తనిఖీలు చేపట్టారు. కిరాణా దుకాణాలు,ఫర్టిలైజర్ షాపుల్లో డిజిటల్ తూకాల్లో తేడాలను పరిశీలించారు. బస్టాండ్ సమీపంలో నిబంధనలు పాటించని ఓ సూపర్ మార్కెట్ పై రూ.7000 జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. విషయం తెలుసుకున్న మిగతా దుకాణదారులు తమ షాపుల షెటర్లకు తాళాలు వేసి జారుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుకాణాల్లో తయారైన ప్యాకెట్లపై తయారుదారుని కంపెనీ పేరు, తేదీ, బరువు,నిర్ణయించిన ధర తప్పనిసరిగా నమోదై ఉండాలన్నారు. ప్యాకింగ్‌లు తయారు చేసి అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుతం దుకా ణాలకు తాళాలు వేసుకుని వెళ్లిన వారిని ఎవరిని వదిలి పెట్టే ప్రసక్తి లేదన్నారు. ఇకపై తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.వారి వెంట సిబ్బంది ఉన్నారు.

## సాయి వెంకట్ మృతదేహానికి నివాళి

కేవి.పల్లె, ఆగస్టు 17 ప్రభాతవార్తః



మండలంలోని గర్నిమిట్ట పంచాయతీ చింతమాకులపల్లెకు చెందిన గాంధీరెడ్డి చిన్న కుమారుడు సాయివెంకట్ చిన్న వయసులో మృతిచెందడం బాధాకర మని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి సతీమణి నల్లారి తనూజారెడ్డి చింతలమాకులపల్లెకు చేరుకుని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం కుటుంబ సభ్యుల్ని పరామర్శిం చారు.

## రైతులకు అవగాహన కల్పించడమే పొలంబడి ఉద్దేశ్యం

ప్రొద్దుటూరు ఆగస్టు 17, ప్రభాతవార్త



రైతులు పండించే పంటపై సరైన అవగాహన కల్పించి చిన్న చిన్న సాంకేతిక మార్పులు చేయడం ద్వారా అధిక దిగుబడులు సాధించి నాణ్యమైన ఉత్పత్తులు అందించినట్లు చేయడమే పొలంబడి ముఖ్య ఉద్దేశం అని వ్యవసాయ శాఖ అధికారి శివశంకర్ రెడ్డి వెల్లడించారు. గురువారం ప్రొద్దు టూరు మండలం కల్లూరు గ్రామంలోని నరేంద్రరెడ్డి అనే రైతు పొలంలో ప్రొద్దుటూరు వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వ హించారు ఈ సందర్భంగా వ్యవసాయ సహాయ సంచాలకులు సూర్య రెడ్డి మాట్లాడుతూ పొలంబడి కార్యక్రమాన్ని 14 వారాలపాటు నిర్వహిస్తున్నామని రైతులంతా హాజరు అవ్వాలని ఆయన కోరారు పొలంబడి ద్వారా ఖర్చులు తగ్గించి నాణ్య మైన అధిక దిగుబడులు సాధించి రైతును స్వయం నిర్ణయం తీసుకునే శాస్త్రవేత్తగా తయారు చేయడం జరుగుతుందని తెలిపారు జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు మాట్లాడుతూ పొలంబడిలో రైతులు పాటించవలసిన రాజీలేని సూత్రాలైన విత్తన శుద్ధి మొక్కల సాంద్రత వరిలో కోసలు త్రుంచుట కాలీ బాలులు తీయడం పక్షిస్తా వరాలు ఏర్పాటు చేయడం గురించి వివరించారు. రైతు శిక్షణ కేంద్రం నుండి హాజరైన అధికారులు రైతులకు వరిలో వచ్చే తెగుళ్లు పురుగుమందులు వాడవలసిన మోతాదులు ఎరువులు వాడవలసిన మోతాదులు తెలియజేశారు. రైతులకు ఆటవిడుపు క్రింద రైతులలో బృంద విన్యాసాలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ రైతులు ఉప సర్పంచ్ నరేంద్ర, భువన, వ్యవసాయ అధికారి, వ్యవసాయ శిక్షణ కేంద్రం నుండి ఏవోలు శివ శైలజ, పద్మజ ఏడిఏ రమణారెడ్డి, ప్రొద్దుటూరు ఏడిఏ సురేష్ రెడ్డి, ఏఏఏ భార్గవ పాల్గొన్నారు.

## అన్నదానం పవిత్రమైనది

సుగవాసి ప్రసాద్‌బాబు

రాయచోటి ఆగస్టు 17, ప్రభాతవార్త



అన్నదానం పవిత్రమైనదని మహా గొప్ప పుణ్యకార్యక్రమం అని తెలుగు దేశం పార్టీ నాయకుడు, టిటిడి మాజీ పాలకవర్గ సభ్యులు సుగవాసి ప్రసాద బాబు అన్నారు. గురువారం రాయచోటి పట్టణం కొత్తపేటలో వెలసిన శివ రామాలయంలో శ్రావణ మాసం ప్రారంభం సందర్భముగా ఏనుగుల విశ్వ నాథ్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతు పవిత్రమైన శ్రావణ మాసంలో ప్రతి రోజు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనియమం అన్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావం అలవర్చుకొని సమజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని సూచించారు, సనాతన ధర్మాన్ని, మానవత విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. యువకులు మంచి మార్గంలో నడవాలని సూచించారు.ఆలయ కమిటీ సభ్యులు వీరయ్య ప్రసాద్ బాబుకు ఘనస్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రసాద్‌బాబును ఆలయ కమిటీ సభ్యులు శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో సుగవాసి శ్రీనివాసులు, లాయర్ సతీష్ రెడ్డి, మేస్త్రి రమణ, ఎలక్ట్రిషియన్ శ్రీనువాసులు, పెయింటర్ రమణ, మన్నేరురామాంజ నేయులు, రఘు రామ రాజు, జయరామరాజు, నాగరాజు, ఆనంద్ రెడ్డి, కావలి ప్రసాద్, సురేంద్ర, రవికుమార్, టిఎన్ఎస్ఎఫ్ శివ, రామచంద్ర, చెన్నకృష్ణా నాయుడు, సహదేవా, రవి, రమణ, మధు, లక్ష్మయ్య, అనిల్,బడిశెట్టి రవి, అఫ్రోజ్, నాగేంద్ర, నాగార్జున, రమణ భక్తులు పాల్గొన్నారు.


## మినీ గోకుల్ షెడ్ల బిల్లుల జాప్యంపై కలెక్టరుకు ఫిర్యాదు

కలికిరి, ఆగస్టు 17, ప్రభాతవార్త:

మండలంలోని గుట్టపాలెం పంచా యతీలో 2018వ సంవత్సరంలో నిర్మాణాలు పూర్తి చేసిన మినీ గోకుల్ షెడ్లకు బిల్లులు మంజూరులో అధికారులు జాప్యం చేయడంతో రైతులు గురవయ్య, ఎ.శివయ్య, రాధాకృష్ణ అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషకు స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేయడం జరిగింది. గురవయ్యకు మినీ గోకుల్ నిర్మాణం కోసం రూ.1.80లక్షలు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. గురవయ్య గోకుల్ షెడ్ నిర్మాణం పనులు పూర్తి చేశాడు. కానీ అధికారులు మొదటి సారి రూ.90వేలు బిల్లు మంజూరు చేసినట్లు రికార్డులున్నాయి. కానీ అతనికి అందింది రూ.67వేలు మాత్రమే. మిగిలిన సొమ్ము ఏమైందని రైతు ఆందోళన చెందుతున్నాడు. శివయ్యకు ప్రభుత్వం గోకుల్ షెడ్డు నిర్మాణానికి రూ.లక్ష మంజూరు చేయగా రూ.45వేలు మాత్రమే అందింది. మిగిలిన బిల్లులు అధికారులు మంజూరు చేయలేదు. రాధాకీష్ణ రైతుకు గోకుల్ నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు చేయగా బిల్లు రూ.60వేలు మొదటి సారి బిల్లు పడినట్లు అధికారులు చెబుతున్నా అతని ఖాతాలో మాత్రం రూ.30 వేలు మాత్రమే జమ అయింది. మిగిలిన సొమ్ము ఎవరి అకౌంట్‌కు వెళ్లింది తెలి యా ల్సి ఉంది. బిల్లులు మంజూరఉ చేయాలని సంబంధిత అధికారులను కోరినా ఇక మీకు బిల్లులు రావని నిర్లక్ష్యంగా సమాధానాలు చెబుతున్నారని వారు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం రైతులను, పశువులను ఆదుకునేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా మినీ గోకుల్ షెడ్ల నిర్మాణం చేపట్టింది. క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం సకాలంలో బిల్లులు రైతులకు అందక పోవడంతో ప్రభుత్వం లక్ష్యం నీరుగారిపోతోంది. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి మినీ గోకుల్ షెడ్లు నిర్మించుకున్న రైతులకు పూర్తి స్థాయిలో బిల్లులు మంజూరు చేయాల్సి ఉంది.

## ఏపీలో దళితులకు రక్షణ కరవైంది..

జమ్మలమడుగు, ఆగస్టు 17, ప్రభాతవార్త:



జగనన్న ప్రభుత్వంలో దళితులకు రక్షణ కరవైందని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ మెంబర్ మేకల ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడి యాతో మాట్లాడుతూ ఎక్కడో తెలంగాణ రాష్ట్రంలో ప్రియాంకరెడ్డి అనే మహిళను రేప్ చేసి చంపితే స్పందించి దిశా చట్టాన్ని తెచ్చిన జగన్ తన సొంత రాష్ట్రంలో దళితులపై దాడులు విపరీతంగా పెరిగినా సీఎం ఎందుకు స్పందించడం లేదన్నారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మేసాగోపాల్, ఎంఆర్‌పీఎస్ నాయకులు సుబ్బగాళ్ల నరసింహులు, మాల మహానాడు నాయ కులు బరిగేల రాజు, కుందవరం పుష్ప రాజు, పొన్న తోట ప్రభాకర్, ఇండ్ల మార్క్, దళిత నాయకులు కుందవరం ప్రసాద్, తొర్రి వేముల బాలయ్య, పొన్నతోట కుమార్, బీసీ నాయకులు రెడ్డయ్య పాల్గొన్నారు.

## పంట నమోదు కార్యక్రమం పరిశీలన..

జమ్మలమడుగు, ఆగస్టు 17, ప్రభాతవార్త:



ముద్దనూరు మండలంలోని బొందల కుంట ఆర్‌బీకేలో ఖరీఫ్ 2023లో సాగు చేసిన పంటలను పంట నమోదు చేసే కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధి కారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడు తూ ఖరీఫ్ 2023లో సాగు చేసిన పంటలను అన్నిటినీ ఆయా ఆర్‌బీకేల్లో క్షేత్రస్థాయి సిబ్బంది పంట నమోదు చేయడం ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వీహెచ్‌ఏ ప్రశాంత్‌కుమార్, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది రామ సుధ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

కడప వైద్యవిభాగం, ఆగస్టు 17, ప్రభాతవార్త:



కడప నగరంలోని బీకేఎం వీధి సర్కిల్ నందు 77వ స్వాతంత్ర్య వేడుకలు పురస్కరించుకొని కడప కార్పొరేషన్ స్వర్ణకారుల సంఘం ప్రెసిడెంట్ అహ్మద్‌ఖాన్, అక్రం ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ క్యాక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ పటిష్టతపై దృష్టి సారించిన పుత్తా సుధాకర్ యాదవ్

ఖాజీపేట ఆగస్టు 17, ప్రభాతవార్త



ఖాజీపేట మండలం తెలుగు దేశం పార్టీ బలోపేతానికి సుధాకర్ యాదవ్ ప్రత్యేక దృష్టి సారించారు. మైదుకూరు నియోజకవర్గంలోని ఖాజీపేట మండలంలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర సమయంలో హుషారుగా ఉన్న టిడిపి శ్రేణులు తర్వాత ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా ఉన్నారు. తెదేపా శ్రేణులని ఏకతాటిపైకి తెచ్చి మండలంపై పట్టు సాదించేం దుకు మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి సుధాకర్ యాదవ్ మండలం పై ప్రత్యేక దృష్టి సారించారు. గురువారం నాడు ఖాజీపేటలోని మైనారిటీ నాయకులు సిద్ధారం ఖదీరుల్ల ఇంటిలో పార్టీ నాయకులతో కలిసి తేనీటి విందులో పాల్గొన్నారు. పార్టీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సిద్దారం ఖాదీరుల్లాను కోరారు. టిడిపి నాయకులు సిద్ధారం ఖదీరుల్లా మాట్లాడుతూ ఖాజీపేట టౌన్ నందు భారీ మెజారిటీ వచ్చేలా తమ వంతు కృషి చేస్తామని అన్నారు కార్యక్రమంలో సిద్ధారం ఖదీరుల్ల ,హబీబ్, జాఫర్, ఆసిఫ్ ఆర్ఎంపీ డాక్టర్ రామానాయుడు, సుబ్బయ్య యాదవ్, ప్రతాపరెడ్డి, బండి వెంకటేష్ పాల్గొన్నారు.

## రామాపురంలో తులసీదాస్ జయంతి వేడుకలు

రామాపురం ఆగస్టు 17, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని హరిహరాలయంలో గురువారం విశ్వ హిందు పరిషత్ ఆధ్వర్యంలో తులసీదాసు జయంతి వేడుకలను లక్కిరెడ్డిపల్లి ప్రకండ అధ్యక్షులు ఎస్.ఆర్. ఆంజ నేయ రెడ్డి గౌరవ అధ్యక్షులు చిన్నరెడ్డి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వారు ప్రతి హిందువు దైవభక్తితో హనుమాన్ చాలీసా నేర్చుకోవాలని అప్పుడే ఆర్థికంగా ఆరోగ్యంగా హిందువులు ముందుకు వెళతారని అన్నారు. హనుమాన్ చాలీసా అనేది భక్తి భావంతో చేయాలన్నారు. ఎవరైనా ఆరోగ్యంగా సమస్యలు ఉన్నపుడు వాటి సమస్య తొలిగి పోవాలంటే హనుమాన్ చాలీసాను చదవాలన్నారు. అన్నమయ్య జిల్లా భజరంగదళ్ సురక్షితం కే.వీరారెడ్డి మాట్లాడుతూ ప్రతి హిందూవు కూడా హనుమాన్ చాలీసా నేర్చుకొని మన గ్రామంలోని ఇంకా కొంత మందికి నేర్పించి విశ్వవిందు పరిషత్ ఇచ్చిన పిలుపు మేరకు గ్రామాల్లో భజరంగదళ్ ఇంటింటికి బహిరంగ వినాదంతో ముందుకు సాగాలన్నారు. మన హిందూ సంప్రదాయము కాపాడు కోవాలని లేదా దేశ సేవను ప్రతి ఒక్కరూ ఆలవరచు కోవాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సహకార్యదర్శి దొరనాయుడు. మూర్తి, స్వామినాథన్, వెంకటసుబ్బయ్య, హిందూ బంధువులు పాల్గొన్నారు.

## పిల్లలకు 95 శాతం నులిపురుగుల మందులు పంపిణీ

డాక్టర్ విజయ్‌కుమార్

రామాపురం ఆగస్టు 17, ప్రభాతవార్త



మండలంలోని ఆగస్ట్ నెల 10వ తేదీన జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా సంవత్సరం వయసు కలిగిన విద్యార్థుల నుంచి 19 సంవత్సరాలలోపు పిల్లలకు 95 శాతం నులిపురుగుల మందులను పంపిణీ చేశామని మిగిలిన పిల్లలకు గురువారం మాపాప్‌లో భాగంగా మిగిలిన పిల్లలకు నూలి పురుగుల మందులను పంపిణీ చేసినట్లు డాక్టర్లు విజయకుమార్. డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన 95శాతం పిల్లలకు మందులు ఇవ్వడం జరిగిందని మిగిలిన ఐదు శాతం అనగా 390 మందికి పిల్లలకు గురువారం నులి పురుగుల మందులను పంపిణీ పూర్తి చేసామని అన్నారు. సంవత్సరంలోపు పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా వేయించాలని ఆయన అన్నారు. గ్రామపంచా యతీ పరిధిలోని సచివాలయాల్లో వేయడం జరుగుతుందన్నారు. వ్యాధి నిరోధక టీకాలు వేయడం వలన వచ్చే ఉపయోగాలను పిల్లల తల్లిదండ్రులకు. గ్రామస్తు లకు టీకాలు గురించి వివరించాలని సిబ్బందికి ఆయన తెలియ జేశారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## మన పరిశోధన సమాజ ప్రయోజనం కావాలి

విద్యార్థులతో ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ ముఖాముకి

వైవీయూ ఆగస్టు 17, ప్రభాతవార్త



యువ పరిశోధకులు మీరు. మీ పరిశోధనలు సమాజానికి ప్రయోజనకారి కావాలి. అకుంఠిత లక్ష్యంతో పరిశోధన చేసేవారికి విశ్వవిద్యాలయం చేదోడుగా ఉంటుందని ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయంలోని అన్ని శాఖలలోని పరిశోధక విద్యార్థులతో ఉప కుల పతి ఆచార్య చింతా సుధాకర్ ప్రధానాచార్యులు ఆచార్య ఎస్. రఘునాథ్ రెడ్డితో కలసి హ్యూమానిటీస్ భవనంలోని సురభి సమావేశ మందిరంలో బేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆచార్య చింతా సుధాకర్ మాట్లాడుతూ భారతదేశంలో ఊహించని అభివృద్ధి జరుగుతోంది ఇందులో పరిశోధకులుగా మనం దేశానికి బలం కావాలన్నారు. మనం రాస్తే పరిశోధన పత్రాలు స్కోపస్, నాస్ తదితర ప్రఖ్యాత జర్నల్స్‌లో ప్రచురణ కావాలని అప్పుడే ప్రపంచవ్యాప్తంగా స్కాలర్ కు గుర్తింపు లభిస్తుందన్నారు. స్కాలర్లు సమయపాలన పాటిస్తూ కనీసం 75 శాతం హాజరు తప్పనిసరి అన్నారు. రీసెర్చ్ చేసే ప్రతి విద్యార్థి కూడా తమ గైడ్ అభిప్రాయం ప్రకారం ముందుకు కొనసాగించాలన్నారు. యూజీసీ నిబంధనల ప్రకారం పరిశోధకుల అనుసరించాల్సిన నియమ నిబంధనలను వెల్లడించారు. పరిశోధన చేయడానికి ప్రభుత్వ అనుబంధ, పరిశోధక సంస్థలు ఆర్థిక ప్రోత్సాహకాల పట్ల అవగా హన కల్పించారు. పరిశోధకులు ప్రభావవంతంగా పరిశోధన చేయాలని ఆకాంక్షించారు. సమావేశంలో పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

## నా మట్టి - నా దేశం కార్యక్రమం మహోన్నతమైనది

ఖాజీపేట ఆగస్టు 17, ప్రభాతవార్త



జన్మనిచ్చిన నేల తల్లిని, స్వేచ్ఛగా జీవించేందుకు అవకాశం కల్పించిన దేశాన్ని గౌరవించుకునేలా చేపట్టిన నా మట్టి- నా దేశం కార్యక్రమం ఎంతో మహొన్నతమైందని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య బి. ఆంజనేయ ప్రసాద్ అన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా నామట్టి- నా దేశం కార్యక్రమం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య బి. ఆంజనేయ ప్రసాద్ పాల్గొని సేవా పథక ప్రోగ్రామ్ ఆఫీసర్లు, విద్యార్థులతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులందరూ మొక్కలను రక్షిస్తూ ప్రతి ఒక్కరు తమ తోటి వారి చేత కూడా మొక్కలను నాటించాలని, మొక్కల వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని విద్యార్థులకు సూచించారు. మానవజాతికి మొక్కలే ఆధారమన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ రాజేష్‌కుమార్‌రెడ్డి, సేవాపథక ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ఉషా మాధు రీ, ఉదయ ప్రకాష్ రెడ్డి, రమాదేవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువతకు మహిళలకు ఉపాధి అవకాశాలు

కేవి.పల్లె, ఆగస్టు 17 ప్రభాతవార్తః

మండలంలోని రైతులకు యువతకు సొంతంగా వ్యాపారం ప్రారంభించాలనే మహిళా ఔత్సాహికులకు అన్నమయ్య జిల్లా ఉద్యాన శాఖ వారి ద్వారా పీఎంఎఫ్ఎంఈ పథకం కింద ఆహార శుద్ధి పరిశ్రమలు, విలువ అధారిత ఉత్పత్తి తయారీ కేంద్రాలు ఏర్పాటుచేసుకొనుటకు సహకరిస్తున్నారు. రూ. లక్ష నుంచి 10 లక్షలు వరకు ఎటువంటి షూరిటి లేకుండా బ్యాంకు రుణం పొందడానికి అవకాశం కల్పిస్తున్నారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం నుంచి దాదాపు 65 శాతం వర కు సబ్సిడీ ఉంటుందన్నారు. ఆసక్తి గలవారు జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు బోదేషావలి సెల్‌నెంబరు 9703635827 సంప్రదించాలని కోరారు.

# నియోజకవర్గ అభివృద్ధికి పంతగాని ఉపవాస దీక్ష



రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 17 ప్రభాతవార్త

రైల్వేకోడూరు నియోజకవర్గం అభివృద్ధి కోసం తమ జన్మదినాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షను రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ నాయకులు పంతగాని నరసింహప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతియేటా తన జన్మదినాన్ని ఏదోక రూపంలో సమాజానికి తోడ్పడే విధంగా కార్యక్రమాన్ని చేపట్టడం ఆనవాయితిగా మారిందని పంతగాని నరసింహప్రసాద్ అన్నారు. ముఖ్యంగా తమ నాయకులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మాజీ మంత్రి నారా లోకేష్ చేపట్టిన దీక్షలను దృష్టిలో ఉంచుకొని వారికి మద్దతుగా ఉపవాస దీక్షను చేపట్టానని పంతగాని అన్నారు. ఈ కార్యక్రమానికి రైల్వేకోడూరు నియోజకవర్గంలోని 5 మండలాలకు చెందిన ముఖ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టోల్‌గేట్ వేంకటేశ్వర గుడి నుండి పంతగానిని భారీ పూలమాలలతో ఊరేగింపుగా అభిమానులు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు లారీ సుబ్బరాయుడు, బొక్కసం చలపతి, బొక్కసం సునీల్, సూర్యప్రకాష్‌నాయుడు, కూని చంద్రయ్య, అమర్, కాటూరు నరసింహులు, బాలు రామాంజులు, మన్నూరు వెంకటేశ్వర్లు, ఎన్.ధనంజయ్య, సభాపతి, చిగురుపాటి చంద్రయ్య, మందపాటి శంకరయ్య, పలువురు తెలుగుదేశంపార్టీ యువత పాల్గొని పంతగానిని పూలమాలలతో ముంచెత్తారు.

# సమస్యల సుడిగుండంలో ఏపీ సాంఘిక సంక్షేమ గురుకులం

– తీవ్ర ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు




ఓబులవారిపల్లె, ఆగస్టు 17, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల విద్యాభ్యాసం కోసం వారి వస్తువుల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా సమస్యల సుడిగుండంలో కొన్ని పాఠశాలలు కొట్టుమిట్టాడుతున్నాయని చెప్పవచ్చు. రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం సంజీవపురం ఏపీ ఎస్‌డబ్ల్యూఆర్ పాఠశాలలో కనీస వసతులుకు నోచుకోకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. భోజన వసతి గదులు శుభ్రత, బాత్‌రూంలు అరకొరా వసతులు, నిద్రించే గదుల్లో లైట్లు, ఫ్యాన్లు కూడా లేవని తెలుస్తోంది. భోజనం కూడా గడ్డలు గడ్డలు ఉండడం, కూరలు నాసిరకంగా ఉండడంతో తినలేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు విద్యార్థుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు జిల్లా కలెక్టరుకు విన్నవిస్తున్నారు.

# జగనన్న పక్కా గృహాల పనులు వేగవంతం చేయండి

తంబళ్లపల్లె, ఆగస్టు 17, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలో జరుగుతున్న జగనన్న పక్కా గృహాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో జగనన్న పక్కా గృహాల నిర్మాణాలపై ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వీఆర్వోలు, కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఎన్నడూ లేని విధంగా నిరుపేదలకు ఇంటి పట్టాలు, పక్కా గృహాలు మంజూరు చేయించారని వాటి నిర్మాణాలలో అధికారులు చొరవ చూపాలని అవసరమైన వస్తు సామగ్రి అందుబాటులో ఉంచుకొని లబ్ధిదారులకు అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సురేంద్రనాథ్, ఎమ్మెల్యే అంతరంగిక సలహాదారు మస్తాన్, హౌసింగ్ ఏఈ సుజాత, ఇంజినీరింగ్ అసిస్టెంట్, వీఆర్వోలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



నందలూరు, ఆగస్టు 17 ప్రభాతవార్త

నందలూరు మండలంలోని నల్లతిమ్మాయపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ఇటీవల జరిగిన బదిలీ పదోన్నతుల్లో ఇతర పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను గురువారం ఉదయం ప్రధానోపాధ్యాయురాలు రమణమ్మ అధ్యక్షతన ఘనంగా సన్మానించారు. గతంలో యుపిగా ఉన్న నల్లతిమ్మాయపల్లె పాఠశాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా ఉన్నతీకరించుటకు అవసరమైన విద్యార్థుల నమోదుకు విద్యా ప్రమాణాలు పెంచుటకు ఇతోధికంగా కృషి చేసిన పూర్వ ఉపాధ్యాయుల కృషిని పలువురు వ్యక్తులు కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల ఉన్నతికి కృషి చేసిన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, మల్లీశ్వరి, పుష ్పలత, అల్లం అశోక్‌కుమార్, సాముల నాయక్, చంద్ర కుమార్, చౌడమ్మ, ప్రశాంతిలను ప్రస్తుత ఉపాధ్యాయులు, విద్యార్థులు పట్టుశాలువా, పూలమాల, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటి అధ్యక్షులు అంగడి చెంగయ్య, ఉపాధ్యాయులు షఫివుల్లా, లక్ష్మీకాంతమ్మ, శిబవుతుల్లా, సరిత, భరత్‌కుమార్, చంద్రశేఖర్, రషిద్‌ఖాన్, వెంకటేశ్, నిత్యపూ జయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం సిఎం సహాయనిధి

రాజంపేట అర్బన్, ఆగస్టు 17 ప్రభాతవార్త

ఆపదలో ఉన్న నిరుపేదలకు సిఎం సహాయనిధి వరంలాంటిదని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. గురువారం తన కార్యాలయంలో సిఎం సహాయనిధి కింద మంజూరైన మొత్తాలను లబ్ధిదారులకు అందజేశారు. టి.రాజమ్మకు 60 వేలు, ఎస్.పెంచలయ్యకు 55 వేలు, చుక్కా ఎల్లయ్యకు లక్ష రూపాయల సిఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఖర్చు చేసే స్తోమత లేనివారికి సిఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎవరైనా ఆర్థిక స్థోమత లేక ఇబ్బందిపడి ఆసుపత్రిలో చికిత్స పొందిఉన్న బిల్లులు అందజేసినట్లు అయితే సిఎం సహాయనిధి ద్వారా నిధులు మంజూరయ్యేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో మండల జెసిఎస్ కన్వీనర్ మందరం గంగిరెడ్డి, వైసిపి నేతలు ఇసుకపల్లె విశ్వనాథ్‌రాజు, భీమరాజు, దొరబాబు పాల్గొన్నారు.

# డిఎస్పీగా ఎంపికైన పెసల శివప్రియ

– ఆర్డీఓ లక్ష్యం... డిఎస్పీగా విజయం



బద్వేల్ అర్బన్, ఆగస్టు 17 ప్రభాతవార్త

పట్టణంలోని సుమిత్రా నగర్‌కు చెందిన పెసల మ ల్లేశ్వర్ రెడ్డి సరస్వతిల కోడలు పెసల శివప్రియ డి ఎస్పీగా ఎంపికయ్యారు, గు రువారం సాయంత్రం వెలు వడిన గ్రూప్ వన్ ఫలితాల లో పెసల శివప్రియ అధిక మార్కులు సాధించడంతో డిఎస్పీగా ఎంపికయ్యారు, శివప్రియ పట్టుదలతో విద్యా బోధనలు చేస్తూ బీటెక్ లో అత్యున్నత మార్కులు సాధించి సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా ఒక సంవత్సరం పాటు ఉద్యోగం నిర్వహించేవారు, అయితే సాఫ్ట్వేర్ లో ఇష్టం లేకపోయినప్పటికీ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో గ్రూప్ వన్ హైదరాబాదులోని ఆర్సి రెడ్డి కోచింగ్ సెంటర్ లో కోచింగ్ తీసుకున్నారు, శివ ప్రియ లక్ష్యం ఆర్డీవో గా ఎన్నిక కావాలని ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ పరీక్ష ఫలితాలలో డీఎస్పీగా రావడం పట్ల కొద్దిగా నిరుత్సాహం వ్యక్తపరిచిన డీఎస్పీగా ఎంపిక కావడం పట్ల వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తపరిచారు, ఈ సందర్భంగా డిఎస్పీగా ఎంపికైన పెసల శివప్రియ మాట్లాడుతూ తాము ప్రజా సేవ చేయాలని ఆర్డీవో గా కావడానికి ఎంతగానో కృషి చేసినప్పటికీ పోలీస్ శాఖలో సివిల్ డీఎస్పీగా ఎన్నిక కావడం జరిగింది, అది కూడా ఒక అందుకు మంచిగా భావించి ప్రజాసేవలో నిరంతరం నిమగ్నమై పనిచేస్తానని వారన్నారు, తాము డిఎస్పీగా విజయం సాధించడానికి మా కుటుంబ సభ్యులు ప్రోత్సాహమే నన్నారు గర్వంగా ఆనందంగా వ్యక్తం చేశారు, గురువారం సాయంత్రం గ్రూప్ వన్ ఫలితాలు వెలువడిన అనంతరం వారి కుటుంబ సభ్యులు పెసల మల్లేశ్వర రెడ్డి సరస్వతి మణికాంత్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డిలు శివ ప్రియ కి స్వీట్ తినిపించి అభినందనలు తెలియజేశారు, పెసల శివప్రియ డిఎస్పీగా ఎంపిక కావడం పట్ల పలువురు నా యకులు, అధికారులు వారి బంధుమిత్రులు అధిక సంఖ్యలో ఆమెకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

# రసవత్తరంగా కొనసాగిన కబడ్డీ పోటీలు




రాయచోటి, ఆగస్టు 17, ప్రభాతవార్త:

రాయచోటి పట్టణం బండపల్లి సమీపంలోని విఆర్ కాలేజీలో ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవం వార్షికోత్సవాల సందర్భంగా రెండవ రోజు గురువారం కబడ్డీ పోటీలు రసవత్తరంగా జరిగాయి ఈ సందర్భంగా విఆర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ వెంకటరామిరెడ్డి శివ నర్సింగ్ కళాశాల మరియు ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ భాస్కర్ ప్రతిభ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ శివ గంగిరెడ్డి రెయిన్బో విద్యాసంస్థల కరస్పాండెంట్ వెంకటరామిరెడ్డి చందన శ్రీ ఒకేషనల్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ రాజేశ్వరి ఓ పి డి ఆర్ రాష్ట్ర సహాయ కార్యదర్శి అడ్వకేట్ టి ఈశ్వర్ హాజరై క్రీడాకారులతో పరిచయం చేసుకున్నారు ఈ క్రీడా కార్యక్రమాలు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగాయి.

# ప్రజల భవిష్యత్తుకు భరోసా టిడిపితోనే సాధ్యం

టిడిపి ఇన్‌ఛార్జి ప్రవీన్‌కుమార్‌రెడ్డి



ప్రొద్దుటూరు ఆగస్టు 17, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజల భవిష్యత్తు అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమని టిడిపి ఇన్చార్జ్ జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్ర బాబు నాయుడు ఆదేశాల మేరకు శ్రీనివాసనగర్‌వీధిలో గురువారం భవిష్యత్తు కు గ్యారెంటీ కార్యక్రమం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటిం టికి తిరిగి ప్రజల కష్టాలను తెలుసుకుంటూ వారి "భవిష్యత్తుకు గ్యారెంటీ" కలిగించేలా తెలుగుదేశం పార్టీ ముందస్తు మానిఫెస్టోను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మస్తాన్ గోలే, కరిముల్లా, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జబివుల్లా, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసుల యాదవ్, కడప జిల్లా అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి, సుర సుర శ్రీనివాసులు, 39 వార్డ్ పాణ్యం సుబ్బరాయుడు, ప్రొద్దుటూరు పట్టణ వాణిజ్య అధ్యక్షుడు మిట్టా బాలచరణ్, టింబర్ డిపో షఫీ, కదీర్, ప్రొద్దుటూరు మండల కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి, తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు తమటం భరత్ కుమార్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ కేసులను ఖండించిన తెదేపా నేతలు

కడప వైద్యవిభాగం, ఆగస్టు 17, ప్రభాతవార్త:



కడప నగరంలోని కేంద్ర కారాగారంలో ఉన్న తెదేపా నాయకులను, కార్యకర్తలను పరామర్శించి భరోసా ఇచ్చిన అనంతరం విలేకరుల సమావేశంలో తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి అమీర్‌బాబు, పుట్టా సుధాకర్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి హరిప్రసాద్‌లు మాట్లాడుతూ అంగల్లులో జరిగిన అల్లర్ల కేసులో టీడీపీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుతో పాటు 307 కేసులో ఇరికించిన రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డిపైన కేసు ఎలా పెట్టారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అరాచకశక్తిగా మారి ప్రజల హక్కులను కాలరాస్తున్నారని మండిపడ్డారు. తెదేపా నాయకులపై పెట్టిన అక్రమ కేసులను పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు వెంకట శివారెడ్డి, బుర్రి రెడ్డయ్య యాదవ్, జలతోటి జయకుమార్, యాటగిరి రాంప్రసాద్, మేకల వెంకటేష్ యాదవ్, కొమ్మలపాడు సుబ్బరాయుడు, మీడియా కోఆర్డినేటర్ జనార్దన్, శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 14వ డివిజన్‌లో తెదేపా ఇంటింటా ప్రచారం

కడప వైద్యవిభాగం, ఆగస్టు 17, ప్రభాతవార్త:



14వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ చంద్రమళినగర్ మహిళా శక్తి కార్యక్రమం డివిజన్ ఇన్‌ఛార్జి ఆమూరి బాలదాసు ఆధ్వర్యంలో వి.ఎస్.అమీర్‌బాబు ఆదేశాల మేరకు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. టీడీపీ నగర అధ్యక్షురాలు మురికినాటి సునీత, ప్రధాన కార్యదర్శి పార్వతీ పాల్గొని చంద్రబాబునాయుడు సీఎం అయితే మహిళలకు, యువతకు, అన్ని వర్గాల ప్రజలకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు తెదేపాతోనే సాధ్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబునాయుడును అఖండ మెజార్టీతో గెలిపించి సీఎం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకురాళ్లు నిర్మాలా, దివాకర్, స్వర్ణలత, వరద కిరణ్, 1వ డివిజన్ మురికినాటి అంజి, రమణ, వెంకటనాథ తదితరులు పాల్గొన్నారు.

# మంజూరైన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

అధికారులు భాధ్యతారహితంగా పనిచేస్తే చర్యలు తప్పవు

ఎమ్మెల్యే నవాజ్‌బాషా, కలెక్టర్ పిఎస్.గిరీషాలు

మదనపల్లె, ఆగస్టు 17

ప్రభాతవార్త :



మదనపల్లె నియోజకవర్గం పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పిఎస్.గిరీషా అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఎమ్మెల్యే నవాజ్‌బాషాతో కలసి నియోజకవర్గ స్థాయి అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ హౌసింగ్, నాడు-నేడు, రెవెన్యూ, పంచాయితీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్‌లకు సంబంధించి సమావేశంలో సమీక్ష నిర్వహించారు. ఈనెల 22న జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు పెండింగ్ పనులన్నీ పూర్తి చేసి మంత్రి సమావేశంలోపు పెండింగ్ పనులను పూర్తి చేయాలని సూచించారు. ఎమ్మెల్యే సూచించిన సలహాలు, సూచనలను దృష్టిలో పెట్టుకొని ప్రగతి సాధించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. పేదలకు పక్కా ఇంటి భాగ్యం కల్పించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆ దిశగా అధికారులు జగనన్న కాలనీల్లో ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఆదేశించారు. పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవన్నారు. ఎమ్మెల్యే నవాజ్‌బాషా మాట్లాడుతూ నియోజకవర్గంపై ప్రత్యేక అభిమానంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వేలకోట రుపాయలతో సంక్షేమ అభివృద్ధి పనులు మంజూరు చేశారని పనులన్నీ నాణ్యతగా పూర్తిన చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గృహనిర్మాణాలు, నాడు-నేడు, సచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్ హెల్త్‌క్లినిక్స్ వంటి పనులన్నీ వందశాతం పూర్తి చేసి లక్ష్యాలను సాధించాలన్నారు. అనంతరం హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి బిల్లులు పెండింగ్ ఉంటే వాటి చెల్లింపుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఇంకా మొదలు పెట్టని గృహలను వెంటనే ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని చెప్పారు. ప్రతి లేవుట్లలో సౌకర్యాల కల్పనకు కృషి చేయాలన్నారు. మదనపల్లె, నిమ్మనపల్లె, రామసముద్రంలో నాడునేడు కింద 112 పాఠశాలల్లోని పెండింగ్ పనులను నాణ్యతగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ ఎంఎస్.మురళి, హౌసింగ్, ఎడ్యుకేషన్, రెవెన్యూ, పిఆర్, జిల్లాస్థాయి అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు పాల్గొన్నారు.

# మంటపంపల్లిలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం

ఒంటిమిట్ట, ఆగస్టు 17, ప్రభాతవార్త:



మండలంలోని మంటపంపల్లిలో గురువారం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు భవిష్యత్తుకు గ్యారంటీ కార్య క్రమం నిర్వహించారు.మండల టిడిపి ప్రదానకార్యదర్శి బొబ్బిలి రాయుడు,స్దానిక నాయకుడు కిరణ్‌కుమార్ స్వామి ఆద్వర్యంలో నిర్వహించారు.ఈసందర్బంగా వారు మాట్లా డుతూ రాజంపేట ఇన్‌చార్జి ఆదేశాల మేరకు ఈ కార్య క్రమం నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్బంగా వారుమాట్లాడుతూ రాష్టంలో విద్యుత్ చార్జీలు పెంపుదల ఆలాగే నిత్యవసర వస్తువులు ధరలు పేరుగుదల, గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలు విపరీతంగా పెరిగి పేదల జీవితాలతో చెలగాటం మాడు తున్న జగన్ ప్రభుత్వాన్ని కూలదీడానికి నడుం బిగించాలని చంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టిన మీనీ మేనిఫెస్టో వివరాలు ఆన్నిటిని ఇంటింటికి తిరిగి చెప్పడం జరిగంద న్నారు. కార్యక్రమంలో పార్లమెంట్‌ఆద్యక్షురాలు ఆనుసూయమ్మ,, రామచంద్ర య్య, పామూరు సుబ్రమణ్యం,చైతన్య,మౌలాలి,గోపాల్‌రెడ్డి,మండల టిడిపి నా యకులు, ఎంవిరమణ, ఆలూరి ప్రసాద్,, మౌలాలి, వెంకటసుబ్బయ్య, కృష్ణమూ ర్తి,

# జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

జూనియర్ న్యాయమూర్తి కె.లత



నందలూరు, ఆగస్టు 17 ప్రభాతవార్త

నందలూరు మండలంలోని జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు ఆవరణంలో మండల లీగల్ సర్వీసెస్ కమిటి ఛైర్మన్, జుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ నందలూరు, రాజంపేట కె.లత ఆధ్వర్యంలో సెప్టెంబరు నెల 9న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌కు సంబంధించి నందలూరు కోర్టు, రాజంపేట కోర్టు పరిధిలో గల పోలీసు అధికారులతో క్రైం మీటింగ్ నిర్వహించారు. ఈ క్రైం మీటింగ్ నందు సప్టెంబరు నెల 9న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌కు సంబంధించి రాజీపడదగిన క్రిమినల్ కేసులు పరిష్కరించాలని అధికారులకు తెలియజేశారు. అలాగే ఈ జాతీయ లోక్‌అదాలత్‌కు సంబంధించి ప్రతిరోజు ఫ్రీ లోక్‌అదాలత్ సిట్టింగ్స్ నిర్వహించబడునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట సిఐ నరసింహరావు, పెనగలూరు ఎస్ఐ సుబ్బారెడ్డి, పుల్లంపేట ఎస్ఐ రఘురాం, మన్నూరు ఎస్ఐ బక్తవత్సలం, చిట్వేలి ఎస్ఐ సుభాష్‌చంద్రబోస్, నందలూరు ఎఎస్ఐ శంకర్‌నాయక్, కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయంలో మేడా పూజలు



రాజంపేట అర్బన్, ఆగస్టు 17 ప్రభాతవార్త

మండలంలోని గుండ్లూరు శ్రీ షిర్డీసాయిబాబా మందిరంలో ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం మొదటి రోజు కావడంతో ఎమ్మెల్యే బాబా ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నేతలు పాల్గొన్నారు.

# గండి క్షేత్రంలో శ్రీసప్తగిరి గోవిందమాల సేవా సమితి ఆధ్వర్యంలో అన్నప్రసాదం

కడప వైద్యవిభాగం, ఆగస్టు 17, ప్రభాతవార్త:



పరమ పవిత్రమైన శ్రావణమాస ఉత్సవాల సందర్భంగా వైఎస్ఆర్ జిల్లా చక్రాయపేట మండలం శ్రీగండి వీరాంజనేయ స్వామి వారి ఆలయంలో 4 శనివా రాలు ఈనెల 19, 26, సెప్టెంబరు 2, 9 తేదీల్లో స్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం అన్న ప్రసాద వితరణ సప్తగిరి గోవింద మాల సేవా సమితి కడప వారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మొల్ల ప్రభ, మల్లెల రామాంజులు, గరుడాద్రి, ఎలక్ట్రికల్ తప్పెట్ల రామసుబ్బయ్య తెలిపారు. శ్రీగండి వీరాంజనేయ స్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తులందరూ శ్రీ సప్తగి రి గోవింద మాల, సేవా సమితి కడప వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రసాద కేంద్రం నందు భక్తులందరూ అన్న ప్రసాదం స్వీకరించగలరని కోరారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో నా మట్టి - నాదేశం

ఆర్డీవో రంగస్వామి




రాయచోటి, ఆగస్టు 17 ప్రభాతవార్త :

ఎందరో మహనీయుల త్యాగఫలం నేటి భారతావని అని రాయచోటి ఆర్డిఓ రంగస్వామి అన్నారు. రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో గురువారం నాడు ఆజాదికా అమృత్ మహోత్సవ్ ఉత్సవాలలో భాగంగా ఎస్ ఎస్ ఐ టి ఎస్- యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో నామట్టి - నా దేశం కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాయచోటి ఆర్టీవో రంగస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా రంగస్వామి మాట్లాడుతూ జన్మనిచ్చిన నేలతల్లిని, స్వేచ్ఛగా జీవించేందుకు అవకాశం కల్పించిన దేశాన్ని గౌరవించుకునేలా చేపట్టిన నా మట్టి నా దేశం కార్యక్రమం ఎంతో మహోన్నతమైనదని తెలియజేశారు. ఈ సందర్భంగా భరతమాత చిత్రపటానికి పూలమాలవేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎందరో మహనీయుల త్యాగం ఫలితంగా స్వతంత్ర భారతావని ఏర్పడిందని, ఆ త్యాగమూర్తులను గ్రామస్థాయి నుంచి స్మరించుకొని వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నేల తల్లికి నమస్కారం- వీరులకు వందనం అనే జాతీయ భావనతో విద్యార్థిని విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకొని, స్వేచ్ఛ స్వతంత్రాలను అందించిన సమరయోధులను గుర్తు చేసుకుని, వారి మార్గంలో నడిచి దేశాభివృద్ధికి యువత దృఢ సంకల్పంతో ముందుకు వచ్చి దేశాన్ని ప్రపంచంలో విశ్వ గురుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఆవరణలో మొక్కలను నాటి విద్యార్థిని విద్యార్థుల చేత పంచప్రాన్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా టూరిజం అధికారి నాగభూషణ్, రాయచోటి మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శివశంకర్ ,డిస్ట్రిక్ ఇండస్ట్రియల్ ఆఫీసర్ మరియు జనరల్ మేనేజర్ నాగరాజు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# టీటీడీ పాలకమండలి సభ్యుడిగా రవికుమార్‌రెడ్డిని ఎంపిక చేయండి

వేంపల్లె, ఆగస్టు 17, ప్రభాతవార్త :



వేంపల్లె రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తున్న వేంపల్లె జడ్పీటీసీ సభ్యుడు మాచిరెడ్డి రవికుమార్‌రెడ్డిని టీటీడీ పాలకమండలి సభ్యుడిగా ఎంపిక చేయాలని వేంపల్లెకు చెందిన పసుపులేటి సుబ్బారావు, పగిడికాల్వ చలపతి, పోతిరెడ్డి శంకరయ్య, అరీఫ్, మస్తాన్, తదితరులు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిలను కోరారు. ఈ మేరకు గురువారం వారికి ఫ్యాక్స్ ద్వారా ఒక లేఖను పంపించారు. జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి మొదటి నుండి వైఎస్ కుటుంబం వెంట నడుస్తూ నమ్మినబంటుగా ఉండి వేంపల్లె మండల అభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు. ఈయన రెండుసార్లు జడ్పీటీసీ సభ్యుడిగా, ఒకసారి ఎంపీపీగా, సర్పంచిగా పనిచేసి సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి ఉన్నారని తెలిపారు. వేంపల్లె మండల ప్రజలకు అండగా ఉంటూ పార్టీ కోసం అహర్నిశలు కృషిచేస్తున్న జడ్పీటీసీ సభ్యుడు రవిని టీటీడీ పాలకమండలి సభ్యునిగా నియమించాలని వారు కోరారు.

# సచివాలయాల ద్వారా మెరుగైన సేవలు



దువ్వూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు మెరుగై సేవలు అందుతున్నాయని మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని పెద్దజొన్నవరం గ్రామంలో రూ.35లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు కావాల్సిన వివిధ రకాల ధృవీకరణ పత్రాలు, సంక్షేమ పథకాల ఎంపిక, రైతుల సమస్యలు పరిష్కరించేందుకు గ్రామ సచివాలయంలో అధికారులు ఉంటారని వారి ద్వారా మెరుగైన సేవలు పొందాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామసచివాలయంలో దేశంలో ఎక్కడా లేవని ఏపీలోనే ఉన్నాయన్నారు. వీటి ద్వారా ప్రజలకు మంచి సేవలు అందజేసేందుకు సీఎం జగన్ వీటిని నెలకొల్పారన్నారు. ప్రతిపక్ష పార్టీ తెదేపా భవిష్యత్తుకు గ్యారెంటీ అని ప్రజల్లోకి వస్తోందని ఆ పార్టీకే భవిష్యత్తు లేదని విమర్శించారు. చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని సీఎం జగన్ 99 శాతం హామీలు నెరవేర్చారని ప్రజలందరూ సీఎంను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జడ్పీటీసీ కృష్ణయ్య, సమన్వయకర్త నాగిరెడ్డి, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ద్రావిడ గడ్డపై బహుజన రాజ్యస్థాపన

వీసీకే పార్టీ నాయకులు



పీలేరు, ఆగస్టు 17 ప్రభాతవార్తః

ద్రావిడ గడ్డపై బహుజన రాజ్య స్థాపన కోసం విరోచితంగా పోరాడుతున్న బహుజన యుద్ధవీరుడు తలైవాతోల్ తిరుమావళవన్ అని వీసీకే పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పాలకుంట శ్రీనివాసులు స్పష్టం చేశారు. విడుదలై చిరుతైగల్ కచ్చి(వీకేసీ) పార్టీ జాతీయ అధ్యక్షులు చిదంబరం పార్లమెంటు సభ్యులు తలైవా డాక్టర్ తోల్ తిరుమావళవన్ 61వ జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక సదుం రోడ్డులోని శ్రీలక్ష్మీ వద్దాశ్రమం నందు బాస్, వీసీకే పార్టీ నాయకులు కేకు కట్‌చేసి అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. అనంతరం శ్రీనివాసులు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ కలల పంట మాన్యశ్రీ కాన్సీరామ్ తరువాత అదేస్థాయిలో బహుజన రాజ్యాధికార ఉద్యమాన్ని ఉరకలేయిస్తున్న ఏకైక నాయకుడు తిరుమావళవన్ అని వీరు అన్నారు. ఫోరేనిక్స్ డిపార్టుమెంటు సైంటిస్టుగా పనిచేసిన తిరుమావళవన్ కులం పేరుతో మతం పేరుతో జరిగే దారుణాలను చూసి చలించిపోయి ఉద్యోగానికి రాజీనామా చేసి వివాహం కూడా చేసుకోకుండా బహుజన రాజ్యాధికార సాధనకోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మహనీయుడు తిరుమావళవన్ అని కొనియాడారు. ఈకార్యక్రమంలో నాయకులు కష్ణయ్య, మల్లికార్జున, గురునాథ, హరి, వేణు, లక్ష్మీ వద్దాశ్రమం నిర్వాహకులు తుమ్మల విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.